జగనన్నకు చెబుదాం వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

పద్మనాభం, నవంబర్ 22 (ప్రభన్యూస్): ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న, సాక్షాత్తు ముఖ్యమంత్రి పేరునే ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి అధికారుల ప్రచార లోపం వలన స్పందన కరువైందని ప్రజలు విమర్శిస్తున్నారు. బుధవారం పద్మనాభం మండల కేంద్రం ఆవరణలో స్థానిక స్త్రీశక్తి భవనం వద్ద విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లికార్జున అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని స్థానిక మండల స్థాయి అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున ,జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి వ్యక్తిగత మరియు రెవెన్యూ , పౌర సరఫరాలు,ఇళ్ల స్థలాలు, గృహాలు మంజూరు, పెన్షన్లు, భూ సర్వే, భూ వివాదాలు, ఉపాధి అవకాశాలపై అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ నుంచి, జిల్లా స్థాయిలో ఉన్న అన్ని శాఖల అధికారులు వస్తున్నప్పటికీ మండల స్థాయిలో అధికారులు ఆదేశించినప్పటికీ పద్మనాభం మండలంలోని 22 పంచాయతీలలో స్థానిక క్రింది స్థాయి సిబ్బంది ప్రచార లోపం వలన మండలం మొత్తంగా ప్రజల నుంచి 74 వినతులు మాత్రమే రావడం పట్ల పలువురు గుసగుసలాడుకుంటున్నారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు వారి సిబ్బంది, వాలంటీర్లతో కలెక్టర్ మరియు జిల్లాస్థాయి అధికారులు వస్తున్నట్టు పూర్తిస్థాయిలో ప్రచారం చేయకపోవడం వల్లనే, పలు గ్రామాల్లో ప్రజలకు సమాచారం లేక అర్జీలు ఇవ్వడానికి రాలేనట్టు తెలియ వచ్చింది. మండల స్థాయిలో 74 దరఖాస్తులకు గాను రెవెన్యూ శాఖకు సంబంధించి 32, ఇతర శాఖలకు సంబంధించి 45 దరఖాస్తులు వచ్చినట్టు స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు.వీటికి సంబంధించి ముఖ్యంగా రేవిడి పంచాయతీ పరిధిలో రౌతుల పాలెం గ్రామానికి చెందిన పి ఈశ్వరరావు కి నాలుగు సంవత్సరాల క్రితం స్ట్రోక్ర్ రావడంతో కాళ్లు ,చేతులు చచ్చు బడి పూర్తిగా వికలాంగుడు అయినప్పటికీ పెన్షన్ మంజూరు చేయలేదని ఫిర్యాదు చేశారు. అలాగే అనంతవరం గ్రామ పంచాయతీ సర్పంచి గొర్రెపాటి వెంకటలక్ష్మి సిసి రోడ్లు, డ్రైనేజీలకు లింకు రోడ్లు వేసి అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కి దరఖాస్తు చేశారు.ప్రతి పంచాయతీలో దీర్ఘకాలంగా పట్టిపీడిస్తున్న అనేక సమస్యలు కో కొల్లలుగా ఉన్నాయని, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ నెలాఖరు వరకు ప్రజలు నుంచి అర్జీలు తీసుకునేందుకు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని గ్రామాల్లో ప్రజలు కోరుతున్నారు. వినతులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి----జిల్లా కలెక్టర్: జగనన్నకు చెబుదాం కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటుందని ఆయన అన్నారు.దూర ప్రాంతాల నుండి రాలేని అర్జీదారులు మండల స్థాయిలోనే తమ సమస్యలను తెలియజేసి, వాటిని పరిష్కరించుకునేందుకు ఇది ఒక చక్కని వేదిక అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే వచ్చిన అర్జీలపై మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజలు చేసుకున్న దరఖాస్తుల పై మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి , పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా వారితో స్నేహభావంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, భీమిలి రెవెన్యూ డివిజన్ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం పోలి నాయుడు, పద్మనాభం మండల తహసిల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో ఎం విజయ్‌కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, ఇతర సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించిన మోపిదేవి

పూర్ణామార్కెట్, నవంబర్ 22(ప్రభాన్యూస్) : రాజ్యసభ సభ్యులు, మత్స్య కార నాయకులు మోపిదేవి వెంకటరమణ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి గురై బోటులు కోల్పోయిన మత్సకారులను పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు తెలుకొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి బోటు ఎంత విలువ చేస్తే అందులో 80 శాతం ప్రభుత్వం చెల్లించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. పాక్షికంగా దెబ్బ తిన్న బోటు యజమానులకు మేలు జరుగుతుందన్నారు. పరిహారం త్వరగా అందేలా కృషి చేస్తామన్నారు.మత్స్యకారుల కష్టాలను తెలుసుకోవాలని సీఎం పంపించారని అందుకే వచ్చానని,కేవలం పరిహారం మాత్రమే కాదు ఇతర సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రమాదానికి కారకులయిన వారి పై చర్యలు తీసుకుంటామన్నారు.మోపిదేవి తోపాటు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మత్సకార వైర్మన్ కోలా గురువులు పాల్గొన్నారు.

సింహగిరిపై భక్తజన సంద్రం : అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, నవంబరు 22 (ప్రభ న్యూస్) దశమి పర్వదినం సందర్భము గా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించు కున్నా రు. తెల్లవారుజా ము నుంచే వేలాది మంది భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. వీరికి ఆలయ అధికారులు సులభతరము గా స్వామి దర్శనం కల్పించారు.. నిత్య కళ్యాణము లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి ను సేవించుకున్నారు. ఇ భద్రాచలం శ్రీ సీతా రాములు దేవస్థానము అర్చకులు రామభద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారినీ దర్శించుకున్నారు. వీరికి అప్పన్న ఆలయ ప్రధాన అర్చకులు గొడవరి శ్రీనివాసాచార్యులు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. అప్పన్న ఆలయ ధర్మ కర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ లు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబుస్వామి వారి సేవల్లో పాల్గొన్నారు.

బోట్లు దగ్ధం బాధితులకు నేడు పరిహారం అందజేత

(ప్రభన్యూస్ - విశాఖపట్నం)

ఫిషింగ్ హార్బర్ లో బోట్లు దగ్ధమైన సంఘటన పై వెంటనే స్పందించి తక్షణమే బాధితులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోంది. సంఘటన లో 30 బోట్లు పూర్తిగాను 18 బోట్లు పాక్షికంగాను దగ్ధమైన వాటికి గాను 7. 11 కోట్ల రూపాయలు (80 శాతం) పరిహారాన్ని, సంఘటనలో జీవనోపాధి కోల్పోయిన హమాలీలు, చిరు వ్యాపారస్తులను కూడా ఆదుకొనే ఉద్దేశ్యంతో వారికి 10 వేల రూపాయలను (ఒన్ టైమ్ సేటల్మెంట్ గా) గురువారం అందజేస్తుంది. నవంబర్ 23 తేదీన, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర మత్య శాఖ మంత్రి సిదిరి అప్పల రాజు , వై.వి. సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, ఎమ్మెల్యేలు బోట్ల యజమానులకు అందజేస్తారు.

ARRIVAL NOTICE

M.V. SWARAJ DWEEP

Expected arrival at Vizag port : Nov. 29th, 2023
Expected sailing date : Dec. 01st, 2023
Tickets will be sold from Nov. 25th, 2023 to Nov. 30th, 2023.
Timings: From 0900hrs. to 1700hrs.

EMBARKATION NOTICE

M.V. SWARAJ DWEEP

M.V. SWARAJ DWEEP is expected to sail for Port Blair from Vizag on 01.12.2023

Embarkation of passengers on 01.12.2023 will be as follows :-

BUNK/CABIN CLASS: From 1400hrs. to 1630hrs.

Kindly note, passengers found without valid tickets are liable for heavy penality/fine. Also kindly note, suitable reward will be considered if any one brings to our/C.I.S.F. on duty immediate attention of any person indulging in mal-practice/black-marketing of tickets.

Tickets will be issued at below mentioned address during office hours.

Andaman Nicobar Bhavan, Narasimha Nagar, near Rythu Bazar, Akkayyapalem, Visakhapatnam-530024
Cable:SHIPINDIA Phone : 0891-2565597, 2565584

జీవితంలో ముఖ్యమైంది ఆరోగ్యం

పెందుర్తి, నవంబర్ 22(ప్రభన్యూస్) : కుటుంబంలో స్త్రీ పాత్ర కీలకమని, ఆమె ఆరోగ్యంగా ఉంటే ఆమె చుట్టూ ఉన్న వాతావరణం కూడా బాగుంటుందని న్యూట్రిషియన్ డాక్టర్. కె. సూర్య దీప్తి తెలిపారు. నరవ విశాఖ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం మహిళల ఆరోగ్యం పై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యూట్రిషియన్ డాక్టర్. కె. సూర్య దీప్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్తీ లైఫ్ స్టెల్ పాటించాలంటే మహిళలు కొన్నింటికీ దూరంగా ఉండాలని అవేంటేంటే.. ఉప్పు, పంచదారలను తగ్గించాలన్నారు. అదే విధంగా ప్యాకేజ్డ్ ఫుడ్, డ్రింక్స్, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. దీని నుంచికేలరీలను తగ్గించుకోవచ్చు అన్నారు. కేలరీలు ఎక్కువగా ఉంటే యుక్తవయస్సు నుంచే ఊబకాయం, మొటిమలు, పీసీఓడి, హార్మోన్ల సమస్యలు ఎదురవుతాయన్నారు. కాబట్టి వీటి నుంచి ఎంత దూరం ఉంటే అంతమం చిదన్నారు. అదే విధంగా ఏమేం తినాలో ఇప్పుడు చూస్తే ఆకుపచ్చ కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్‌తో పాటు ఇంట్లో వండిన ఆహారమే ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. వీటిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. పోషకాహార కొరతను దూరం చేయడం కాస్తా కష్టమేనన్నారు.ఎందుకంటే మీశరీరానికితగిన పరిమాణంలో ఆహారం మాత్రమే కాకుండా ఏమేం అవసరమో తెలుసుకోవాలన్నారు. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, నీరు, విటమిన్స్, మినరల్స్ ఇలాంటి పోషకాలన్నీ ఆరోగ్యానికి ఎంత అవసరమో తెలుసుకుని అవే తీసుకోవాలన్నారు. సరైన పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. స్త్రీలు తమ వయసుకి తగినంతగా పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. అదే విధంగా, వయసు పెరుగుతున్న కొద్దీ వచ్చే సమస్యల గురించి కూడా వారికి కనీస అవగాహన ఉండాలి. ఎప్పటికప్పుడు వైద్యుల చేత టెస్టులు చేయించుకోవడం చాలా ముఖ్యం. విద్యార్థినీలు, మహిళ అధ్యాపక సిబ్బంది ఆరోగ్యవంతంగా కావలసిన సలహాలు సూచనలు ఇచ్చి ఎటువంటి ఆహారం తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూచించి మహిళల సమస్యల గురించి క్లుప్తంగా ఆమె వివరించారు.ఈ కార్యక్రమంనికి కళాశాల ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించ బడింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు అడిగిన సందేశాలకు డాక్టర్ వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ పట్నాయక్, ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.డయానా, మహిళా అధ్యాపక సిబ్బంది, మహిళ విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **07.12.2023న మ॥ 12.00 గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
ఇండోర్	101042516715	చేపోలు ఎస్ రావు	తండ్రి బ్రహ్మానందరావు	6 50 1 ట్రింకిల్ స్కూల్ దగ్గర పాత గాజువాక శ్రీనివాసనగర్, విశాఖపట్నం, ఆం.ప్ర. 530026	30-06-2023	126204.12
ఇండోర్	101042516922	చేపోలు ఎస్ రావు	తండ్రి బ్రహ్మానందరావు	6 50 1 ట్రింకిల్ స్కూల్ దగ్గర పాత గాజువాక శ్రీనివాసనగర్, విశాఖపట్నం, ఆం.ప్ర. 530026	12-07-2023	175177.75
ఇండోర్	101042515562	శివాజీ బత్తిన	తండ్రి బత్తిన అప్పారావు	36 93 64 కంచరపాలెం, ఇందిరానగర్ 2, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఆం.ప్ర. 530008	09-05-2023	263359.83

వేలం తేది : 07.12.2023న మ॥ 12.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

గమనిక: 21.11.23 తేదీన ఇంతకుముందు ప్రచురించబడి 28.11.23 వేలం షెడ్యూలుగా కలిగినది చెల్లనేరదు అది 07.12.23నకు లీ షెడ్యూలు చేయబడినది. అసౌకర్యానికి చింతిస్తున్నాము.